Paramparā FAMILY BUSINESS INSTITUTE A GMR SOCIAL INITIATIVE

# INSIGHTS



30 APRIL, 2023

## తరాల మధ్య సంభాషణా ప్రక్రియ- అంతర్దృష్టులు

మూలం: సెంట్రెర్ ఫార్ ఫామిలీ లెగసీ ( ట్రుఇస్ట్ వెల్త్)

సంపద తరతరాల మధ్య కొనసాగాలంటే సభాషణా పద్ధతి చాలా ముఖ్యం. కాని ఈ అంతర తర సంభాషణ విధానం, ముఖ్యంగా సంపన్న కుటుంబాలలో క్లిష్టమైంది .ఈ అంతరం ప్రతీ తరం సభ్యుల అలవాట్లు, నమ్మకాలు, ఆశయాలు, సాంప్రదాయాలు సాంఘిక నియమాల ప్రభావం వల్ల జరుగుతోంది. ఒక పరిశోధనా సర్వే 21-91 సంవత్సరాల మహిళలతో సెంటెర్ ఫర్ ఫామిలీ లెగసీ వారు చేసారు.

| Category | Year of Birth (Range) | Age Range |
|---|---|---|
| సాంప్రదాయకులు | 1928 - 1945 | 77-91 yrs |
| బూమర్స్ | 1946 - 1964 | 58-76 yrs |
| జెన్ x | 1965 – 1980 | 42-57 yrs |
| మిల్లీనియల్స్ | 1981 - 2001 | 21-41 yrs |

ఈ వ్యాసం ఆ సర్వే ఫలితాలు అంతర్దృష్టులు తరాలమధ్య సంభాషణా విధాన సారాంశాన్ని సమకూర్చింది.- వాళ్ళ మధ్య ప్రతిబంధాకాలు పరిశీలించి కొన్ని పరిష్కారాలు ప్రతిపాదించింది భౌగోళిక విస్తరణ, పని వత్తిళ్ళూ, ముందుగా అభిప్రాయ తీర్మానములు, గతంలో కలిగిన మనో గాయాలు- వీటివల్ల సంభాషణా ప్రక్రియ దుష్ప్రభావానికి లోనయింది.

## సంభాషణకి అంతరాయాలు, సరిహద్దులు

| అంతర్దృష్టులు, సవాళ్ళు | కుటుంబ సంభాషణా ప్రక్రియపై చరిత్ర ప్రభావం |
|---|---|
| వరిష్ఠ తరం యువ తరం జీవితాల్లో కలగచేసుకోవటం. | గతంలో జరిగిన కొట్లాటలు సంభాషణని పరిమితం చేస్తాయి. ఎందుకంటే పూర్వ సంఘటనలు విసుగిస్తాయి. మళ్ళీ మళ్ళీ పునరావృతమౌతాయి. చారిత్రిక వృత్తంతాలు ఒకేమాదిరిగా మూసపోసినట్లుంటాయి. |
| లింగ భేదాలు, దంపతుల మధ్య భిన్నమైన లువలు,తోబుట్టువులమధ్య వ్యక్తిత్వ, జీవనన శైలి భేదాలు. | తరచూ చిన్నతరం సభ్యులు సముచిత గౌరవం పొందినట్లు భావించరు. వాళ్ళుళ్ళ ఎదిగి ఎన్నో విధాలుగా వికాసం చెందినప్పటికి, వాళ్ళ అభివృద్ధిని కుటుంబం గుర్తించదు. |
| వియోగము, ప్రాణ నష్టము యొక్క ప్రభావం సంభాషణా ప్రక్రియకి ఇంకొక ప్రతిబంధకము. | యువతరం కోరుకునే విషయాలు పెద్దవాళ్ళు గుర్తించరు. కుటుంబ రహస్యాలు, లైంగిక విషయాలు , మిశ్రమ కుటుంబాలు,వియోగ/ విషాద సంఘటనలు, దురభ్యాసాలు వంటివి కుటుంబ సంభాషణల పై ప్రభావం కలిగి ఉంటాయి |

## సాంకేతికం

| అంతర్దృష్టులు, సవాళ్ళు | సాంకేతిక సమస్యాని పరిష్కరించేందుకు సిఫారుసులు |
|---|---|
| సాంప్రదాయకులు, బూమర్లు ఇంటర్నెట్ సంకేతికతతోను ఇతర మార్పులుతోను సతమతం అవుతూ ఉంటారు ఎందుకంటే వాళ్ళు చిన్నతనంలో నేర్చుకోలేదుకనుక. | యువతరం పెద్దతరానికి సాంకేతికత బోధించవచ్చు. తద్వారా మార్పులు గురించి అవగాహన అవుతుంది. అల్లాగే పెద్దవాళ్లు చిన్నవాళ్ళకు సమాజిక అలవాట్లను నేర్పవచ్చు. తద్వారా చిన్నవాళ్ళు ఇతరులతో మాటల్డెటప్పుదు కంట్లోకి చూస్తూ మట్లాడడము, కరచాలన చేసే మంచి పద్ధతి , ముఖాముఖి సంభాషణ మంచి పద్ధతి అని తెలుసుకుంటారు. |
| వరిష్టతరం వాళ్ళేమో సామాజిక మాధ్యమాలు కుటుంబ గోప్యత,రక్షణమీద దెబ్బతీస్తున్నాయని విచారిస్తారు. | సోషల్ మీడియా ప్రయోజనాలను పాత తరాల వారు అంగీకరించడం వల్ల తర్వాతి తరాలు<br>రిస్క్ అంశాలను అంగీకరించడంలో సహాయపడతాయి. |
| పెద్ధతరం వాళ్ళకి సాంఘిక మాధ్యమాలు కుటుంబ భద్రతకి, ఏకంతానికి ముప్పు అని భావిస్తారు.అందుకని కుటుంబ సమాచారం వెల్లడించేటప్పుదు కొంత సంయమనం ఉండాలని భావిస్తారు | ఈ మెయిళ్ళూ చాలా విలువైన సంభాషణా సాధనాలు.ఈ మాధ్యమాన్ని. కుటుంబ సభ్యులతో ఉపయోగించుకొంటే ,ఒకే సమాచారం అందరికి అందుతుంది. సత్వరంగా వెతిక వచ్చు, స్వమీక్ష చేసుకోవచ్చు. |

### తరాల మధ్య సంభాషణా ప్రక్రియకు సిఫారుసులు

- పెద్ధ తరం వాళ్ళూ మిల్లీనీల్ తరం వాళ్ళ అభిరుచులమీద దృష్టిపెట్టాలి అంతే కాని తమ ఇష్టానుసారంగా ప్రబోధాలు చేయకూడదు.
- ఒక అద్భుతమైన పద్ధతి ఏమంటే, యువ తరం వాళ్ళు తమ పైతరం వాళ్ళతో సంబంధాలు ఏర్పరుచుకోవడానికి తమ వ్యక్తిగత కథలను పెద్ధ తరం వారికి చేప్పాలి. ఆవిధంగా కుటుంబం కాలాతీతమైన విలువలు సంక్రమింపచేయగలవు. కథలు చెప్పటము, ఫొటోలు పంచుకోవటము, సాంప్రదాయాలని నమోదు చేసుకోవటము మంచి పద్ధతి.
- ఒక సురక్షిత వేదికని నిపుణుడైన సంధానకర్త సహాయంతో నెలకొల్పండి
    I. కష్టమైన సంభాషణలు చేయటానికి ఇది సహాయపడుతుంది.
    II. ఆరోగ్యకరమైన విషయాలు మాట్లడుకొనేందుకు, తెరచి ఉంచిన ప్రశ్నలు open ended questions వేయండి
    III. సున్నితము, నిషిద్ధము ఐన విషయాలు (elephants in the room) కనిపెట్టి వాటి చర్చ చేయకూడదు
- క్రమంతప్పకుండా అధికారిక అనధికారిక సమావేశాలు -బోర్డు మీటింగులు, సాంఘిక పండగ సమావేశాలు జరుపుకోండి
- పెద్ధ తరం యువ తరం కలిసి సెలవల విహార యాత్రలు చేయండి కుటుంబ ప్రయాణాల విధానం ఈ క్రింది విషయాలు చేర్చి రచించుకోండి .
- ఎంత తరచు గా ఈ ప్రయాణాలు చెయ్యాలి?
- కర్చులు ఎవరు చెల్లిస్తారు?
- ఎక్కడికి వెళ్లాఅరు?
- దానికి సంబంధిచిన ప్లానింగ్ ఎవరు చేస్తారు?

పెద్ధ తరం వాళ్ళు యువతరాన్ని గుర్తించి గౌరవించాలి.అదేవిధంగా చిన్న వాళ్ళు పెద్దవాళ్ళ విలువ వారి అనుభవము గౌరవించాలి

పెద్ధ, చిన్న తరాల మధ్య పరస్పర గౌరవం అవగాహన అంతర తరాల సంభాషణా ప్రక్రియకి మూల గ్రంధి వంటిది


### About the Writer



S.V.M. Sastry

Sri S.V.M. Sastry, now working as Senior Consultant in Parampara Family Business Institute (PFBI) was a retired General Manager of State Bank of Hyderabad. After retirement, he joined GMR group in 2004. He was instrumental in setting up Family Office which functioned as nodal point for conducting family meetings to shape the Family Constitution, the first version of which was signed by GMR Family in 2007. There after he worked with leading legal experts to create Trusts in the names of the four family branches which were given 25% of ownership share each.